ప్రజాపాలన దరఖాస్తులను పరిష్కరించాలి

ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో రఘువరన్

పెగడపల్లి, ఆగస్టు 8: ప్రజాపాలనకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ అధికారులను ఆదేశించారు. పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ, దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కారోబార్ స్వామి, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, ఆశ కార్యకర్తలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల డిమాండ్లను నెరవేరుస్తాం

జగిత్యాల, ఆగస్టు 8: జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ జగిత్యాలలో జర్నలిస్టులు చేస్తున్న నిరసన దీక్షకు గురువారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడారు. జర్నలిస్టుల డిమాండ్లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నెరవేర్చేలా కృషి చేస్తామని తెలిపారు. దీక్షలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, విజయలక్ష్మి, ప్రెస్‌క్లబ్ సభ్యులు చీటి శ్రీనివాస్ రావు, మోరపల్లి ప్రదీప్, కొత్తూరి మహేశ్‌కుమార్, మధుసూదన్, అంజయ్య, జక్కుల రవీందర్ రావు, హరికృష్ణ, హన్మంతుపటేల్, సంపూర్ణాచారి, లింగయ్యాచారి, లక్ష్మణ్, శ్రీనివాస్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కొడిమ్యాల: మాట్లాడుతున్న వైద్యురాలు పరమేశ్వరి

రాయికల్, ఆగస్టు 8: అల్లీపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం సీజనల్ వ్యాధులపై వైద్యులు దీపక్ రెడ్డి, అనూష రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఆగస్టు 8: ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు పరమేశ్వరి విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మండలాధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్

కథలాపూర్, ఆగస్టు 8: కాంగ్రెస్ సేవాదళ్ మండలాధ్యక్షుడిగా బొమ్మెన గ్రామానికి చెందిన పంజాల సత్యనారాయణగౌడ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి ఉత్తర్వులు జారీ చేశారు. సత్యనారాయణగౌడ్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి మండలాధ్యక్షుడిగా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
CHANGE OF NAME
★I, LAKKIREDDY DINARANI W/o.RAJENDER REDDY LAKKIREDDY, (Old name) R/o. H.No:3-1-16, Gambhiraopet (V & M), Rajanna Siricilla (Dist), I, have changed my name as LAKKIREDDY DEENARANI W/o. RAJENDER REDDY (New name)
NTZ-340091

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సమీకృత మార్కెట్ పూర్తయ్యేనా..?

- మెట్‌పల్లిలో అర్ధాంతరంగా నిలిచిన పనులు
- వెజ్, నాన్‌వెజ్ క్రయ, విక్రయాలకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

అసంపూర్తిగా ఉన్న కూరగాయల విక్రయ భవనం

మెట్‌పల్లి, ఆగస్టు 8: మెట్‌పల్లి సమీకృత మార్కెట్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేమితో మధ్యలోనే బ్రేక్ పడింది. నిధుల విడుదలలో జాప్యం వల్లే ఈ దుస్థితి తలెత్తిందనే వాదనలు బలంగా వినిపిస్తుండగా, వెజ్, నాన్‌వెజ్ క్రయ, విక్రయాలకు పట్టణ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అందుబాటులోకి తేవాలన్న డిమాండ్ వినిపిస్తున్నది.

రూ.6.5కోట్ల వ్యయంతో ప్రారంభం

సకల వసతులతో ఒకే చోట కూరగాయలు, మాంసం మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమీకృత మార్కెట్ విధానం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా మెట్‌పల్లి పట్టణానికి సమీకృత మార్కెట్ మంజూరైంది. స్థల సమస్య ఉండడం, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు గానూ వెల్లుల్ల రోడ్డులో మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్‌కు చెందిన 1.20 ఎకరాల స్థలాన్ని మున్సిపాలిటీ లీజుకు తీసుకుంది. అందుకు ఖాదీకి మున్సిపల్ నుంచి సంవత్సరానికి రూ.15 లక్షలు చెల్లించాలని నిర్ణయించారు. 2021, జూన్ 7న అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సమీకృత మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. రూ.6.5 కోట్ల అంచనా వ్యయంతో ఒకేచోట కూరగాయలు, మాంసం మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ, నత్తకే నడక నేర్పినట్లుగా పనులు సా...గుతూనే ఉన్నాయి. గత 6, 7 నెలల నుంచి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. సమీకృత మార్కెట్ అందుబాటులోకి రాలేదు. మరోవైపు సమీకృత మార్కెట్ కోసం లీజుకు తీసుకున్న స్థలం ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు ఉపయోగపడుతున్నది.

తప్పని అవస్థలు..

సమీకృత మార్కెట్ అందుబాటులోకి రాకపోవడంతో కూరగాయలు, మాంసం విక్రయాలను రోడ్లపై నిర్వహించాల్సి వస్తున్నది. పాత బస్టాండ్ నుంచి వెల్లుల్ల రోడ్డు, అంగడిబజార్ రోడ్డుకు ఇరువైపులా రైతులు, చిరు వ్యాపారులు కూర్చొని కూరగాయలు విక్రయిస్తున్నారు. క్రయ, విక్రయదారులు, మరో వైపు రహదారులపై వచ్చిపోయే వాహనాలు, పాదచారులతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక మంగళవారం అయితే ట్రాఫిక్ తీవ్రత మరింతగా ఉంటుంది. అసలే వెల్లుల్ల రోడ్డు నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. దీనికి తోడు అదే రోడ్డులో కూరగాయల విక్రయాలు, నిత్యావసర సరుకులు, ఇతర చిరు దుకాణాల నిర్వహణతో వాహన చోదకులకు, వచ్చిపోయే ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. తై బజార్‌కు రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా చిరు వ్యాపారులకు కనీస వసతులు కల్పించడంలో మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. సమీకృత మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తేనే ఈ సమస్యలన్నీ తొలగిపోతాయి.

మున్సిపల్‌పై ఆర్థిక భారం..

ఖాదీ స్థలాన్ని లీజుకు తీసుకొని సమీకృత మార్కెట్ నిర్మాణం తలపెట్టిన విషయం తెలిసిందే. అయితే లీజులో భాగంగా అద్దెను నెల వారీగా మున్సిపల్ నుంచి ఖాదీకి చెల్లించాలి. కానీ, లీజు ప్రకారం ఇప్పటి వరకు మున్సిపల్ నుంచి చెల్లింపులు చేయకపోవడంతో ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ నుంచి కొద్ది నెలల కిందట మున్సిపల్‌కు నోటీసులు ఇచ్చారు. ఆర్థికంగా బలోపేతమైన మున్సిపాలిటీ కాదు, అంత పెద్ద మొత్తంలో అద్దె చెల్లింపు అనేది సాధ్యం కాదనే విషయాన్ని ఇప్పటికే డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు.

ఓ వైపు కాంట్రాక్టర్.. మరో వైపు ఖాదీ!

ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రావడం లేదనే కారణంతో సంబంధిత కాంట్రాక్టర్ పనులు నిలిపేశారు. మూడేళ్లలో ఇప్పటి వరకు కేవలం 50 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. మిగతా పనులు పూర్తి కావాలంటే మరెంత కాలం పడుతుందో చెప్పలేని దుస్థితి. ఇది ఇలా ఉండగా మరో వైపు ఖాదీ నుంచి లీజుకు తీసుకున్న ఈ స్థలానికి ఏడాదికి రూ.15 లక్షలు అద్దె చెల్లించాలి. మున్సిపల్‌పై ఆర్థికంగా భారం పడుతుందనే కారణంతో ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా చెల్లించని పరిస్థితి. ఈ క్రమంలో ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ పాలకవర్గం లీజు ఒప్పందం ప్రకారం మున్సిపల్ నుంచి అద్దె వసూలు కాకుంటే ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాల్సిందే.

హైకోర్టు ఏజీపీగా కట్లకుంట వాసి..

భరత్

జగిత్యాల, ఆగస్టు 8 : మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన వెల్ముల భరత్ కుమార్ హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ)గా నియమితులయ్యారు. ఆయన 10వ తరగతి వరకు మేడిపల్లి మండలం కట్లకుంటలో, ఇంటర్, డిగ్రీ జగిత్యాలలోని ప్రభుత్వ కళాశాలల్లో చదివారు. 2015లో న్యాయవిద్యలో పట్టా అందుకుని అదే సంవత్సరం న్యాయవాదిగా హైకోర్టులో తన ప్రయాణాన్ని మొదలుపెట్టారు. గతంలో హైకోర్టు న్యాయవాదుల సంఘానికి కార్యనిర్వాహక సభ్యుడిగానూ సేవలందించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డికి, అడిషనల్ అడ్వొకేట్ జనరల్ రజినీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. భరత్ నియామకంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్ సమస్యలపై త్వరగా స్పందించాలి

జగిత్యాల, ఆగస్టు 8: విద్యుత్ సమస్యలపై త్వరగా స్పందించాలని జిల్లా ఎస్ఈ గంగాధర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఏఏవోలు, సబ్ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి నెలా టార్గెట్ ప్రకారం విద్యుత్ బిల్లులు వసూలు చేసి, వినియోగదారులకు కావాల్సిన అభివృద్ధి పనులకు వినియోగించాలని ఆదేశించారు. సబ్‌స్టేషన్లు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ వివరాలను ఆన్‌లైన్ మొబైల్ యాప్‌లో పొందు పరచాలని సూచించారు.

తాగునీటి నమూనాల పరిశీలన

మల్యాల, ఆగస్టు 8: రాంపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీతో పాటు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని జలజీవన్ మిషన్ కేంద్ర బృందం సభ్యుడు శ్రీధర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటిని పరీక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మిషన్ భగీరథ జేఈఈ హరికృష్ణ, కార్యదర్శి గంగ మహేశ్ తదితరులున్నారు.

కథలాపూర్, ఆగస్టు 8: మండల కేంద్రంలో సరఫరా చేస్తున్న తాగునీటిని జల జీవన్ మిషన్ కేంద్ర బృందం సభ్యుడు పరిశీలించారు. నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్, కార్యదర్శి సాయినాథ్, సత్తన్న పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ

మెట్‌పల్లి, ఆగస్టు 8: పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల (బాలుర)కు నితిన్ చారిటబుల్ ట్రస్టు తరఫున సౌండ్ సిస్టమ్‌ను గురువారం డాక్టర్ ఆనంద్‌బాబు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేణి సుజాత, డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలోని నితిన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణ, కౌన్సిలర్ లక్ష్మి, వినోద, సురేశ్, వెంకటగిరి, మంజుల, రవీందర్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

మెట్‌పల్లి, ఆగస్టు 8: పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో గల వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట గురువారం మరమ్మతులు చేశారు. మురుగు కాలువకు పైప్‌లైన్ ఏర్పాటు చేసి ఎక్స్‌కవేటర్‌తో పూడ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, ముజీబ్, నాయకులు జాజాల రాజగోపాల్, జాకీర్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

మల్లాపూర్/మేడిపల్లి, ఆగస్టు 8: ముత్యంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, తదితర కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముబీన్, ఏఎన్‌ఎం రమ, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలం దమ్మన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బాలె భాగ్యలక్ష్మి తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి గుమిడాల రమ్య, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీబాయి, తొగరి అలియాస్, జక్కుల రాజేశ్వరి, ఏఎన్‌ఎం శ్రీలత, ఆశ కార్యకర్త మొనుగూరి లక్ష్మి, వీవో అధ్యక్షురాలు మొనుగూరి సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మారుతీనగర్, ఆగస్టు 8: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మెట్‌పల్లి మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల (బాలుర) ప్రిన్సిపాల్ ఎండీ జుబేర్ పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో పాఠశాల విద్యార్థులు సాయి చరణ్, రిషివర్ధన్ ప్రతిభ చూపి పతకాలు సాధించారు. కాగా, క్రీడాకారులకు ప్రిన్సిపాల్ గురువారం జిల్లా స్థాయిలో పొందిన పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ఇక్కడ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు

మల్యాల, ఆగస్టు 8: మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వీధి కుక్కల బెడద నివారణకు గురువారం చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో అవునూరి స్వాతి, ఎంపీవో ప్రవీణ్ తెలిపారు. అలాగే, గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కోరుట్ల, ఆగస్టు 8: పట్టణంలోని మాదాపూర్ క్రాస్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తిరుపతికి గురువారం గౌడ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ గౌడ సంఘం నాయకులు ఆదిపల్లి మహేశ్‌గౌడ్, బలిజ రాజారెడ్డి, మద్దుల గంగాధర్ గౌడ్, కోట అశోక్, మరిపల్లి రవి, తదితరులున్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

సారంగాపూర్/కొడిమ్యాల, ఆగస్టు 8: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సారంగాపూర్, బీర్‌పూర్, కొడిమ్యాల మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మల్లేశం, లక్ష్మణ్, చంద్రశేఖర్, దేవయ్య, మల్లయ్య, సత్తయ్య, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అబాకస్ డే

కోరుట్ల, ఆగస్టు 8: పట్టణంలోని రథాలపంపు కాలనీలో ఉన్న రైజింగ్ హైస్కూల్‌లో గురువారం వరల్డ్ అబాకస్ డే నిర్వహించారు. ఈసందర్భంగా అబాకస్ పద్ధతి ద్వారా గణితంలో త్వరగా లెక్కించవచ్చని కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు వివరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ లిఖిత, డైరెక్టర్ షహనాజ్ బేగం, చిప్ప మోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కోరుట్ల, ఆగస్టు 8: జనగామలో న్యాయవాద దంపతులు అమృతరావు-కవితపై పోలీసులు అకారణంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ పట్టణంలోని కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తన్నీరు శ్రీనివాసరావు, సుతారి శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, కిశోర్, సదానందనేత, సదాశివరాజు, సురేశ్, రఘు, రాజేంద్రప్రసాద్, ప్రేమ్‌సాగర్, నవీన్ కుమార్, నరేందర్, గంగాధర్, ప్రేమ్‌కుమార్, తదితరులున్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం

మెట్‌పల్లి/మేడిపల్లి, ఆగస్టు 8: మెట్‌పల్లి పట్టణంలోని పలు కాలనీల్లో అంతర్గత రహదారులపై నిలిచిన నీటిలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్ వేశారు. డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల నివారణ మందు పిచికారీ చేశారు. జనావాసాల మధ్య నిలిచిన వర్షపు నీటిలో గంబూషియా చేపలను వేశారు. వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వర సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, మున్సిపల్ సిబ్బంది ముజీబ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలం వల్లంపల్లి, కల్వకోట గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి సురేంద్రకుమార్, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో నీరజ, గ్రామ ప్రత్యేకాధికారి ఆనంద్, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, ఇళయచంద్ర, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, ఆగస్టు 8: జిల్లా వ్యాప్తంగా గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కొనసాగింది. కాగా, కోరుట్ల మండలం మోహన్‌రావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి తహసీల్దార్ కిషన్ శ్రమదానం చేశారు. అలాగే, గ్రామాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ఆగస్టు 8: దుంపేట మాజీ ఉపసర్పంచ్ ఆకుల స్వామి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబసభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. అలాగే, అదే గ్రామానికి చెందిన తీగల రాజారెడ్డి కాలు విరుగగా, వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు నాగరాజు, హరిప్రసాద్ తదితరులున్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు

కొడిమ్యాల, ఆగస్టు 8: గంగారాం తాండ గ్రామంలో గురువారం లంబాడీ కులస్తుల ఆధ్వర్యంలో తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుగులోతు సుజాత, వినోద్‌నాయక్, మాజీ సర్పంచ్ గుగులోతు శంకర్ నాయక్, సువాలీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎస్పీ అశోక్‌కుమార్, తదితరులు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 8: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆహ్లాదం కోసం పట్టణంలో పలు చోట్ల పార్కులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు వొద్ది శ్రీలత, పంబాల రాము, క్యాదాసు నవీన్, జుంబర్తి రాజ్ కుమార్, కూసరి అనిల్, ముస్కు నారాయణరెడ్డి, పోలీసులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు మాజీ మంత్రి హాజరు

పెగడపల్లి, ఆగస్టు 8: పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు కాశెట్టి వీరేశం చెల్లె వివాహం గురువారం జరిగింది. వివాహ వేడుకకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నాయకులు మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, తిరుపతి, రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, కొండయ్య, రహీం, విజయ్ యాదవ్, చందు, శంకరయ్య, శ్రీనివాస్, గంగరెడ్డి, పద్మ తదితరులున్నారు.

వెల్గటూర్, ఆగస్టు 8: ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు గాజుల వెంకటేశ్ వివాహం గురువారం జరుగగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ వెంకటయ్య, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మూఢ నమ్మకాలపై అవగాహన

పెగడపల్లి, ఆగస్టు 8: సుద్దపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం మూఢ నమ్మకాలపై భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేశ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి నదీంహుస్సేన్, హెచ్‌ఎం శాంతమ్మ, కారోబార్ ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రావణ సప్తాహ ఉత్సవాలు

మల్యాల, ఆగస్టు 8: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో గురువారం శ్రావణ సప్తాహ ఉత్సవాలను ఆలయ అధికారులు, అనువంశిక అర్చకులు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో వన మహోత్సవం పురస్కరించుకుని ఆలయ ఈవో రామకృష్ణ నేతృత్వంలో సిబ్బంది, అర్చకులు మొక్కలు నాటారు. ఏఈవో అంజయ్య, స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, రామకృష్ణ, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, వేదపండితులు పెద్దన్నశర్మ, రాజేశ్వర్‌శర్మ పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 8: విద్యాసంస్థల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. సీనియర్లు, జూనియర్లనే బేధం లేకుండా స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని పేర్కొన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు సైతం విద్యార్థుల కదలికలను గమనించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

మంచి నీటి ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ధర్మపురి, ఆగస్టు 8: ధర్మపురి పట్టణంలో మంచి నీటి ట్యాంక్ నిర్మాణ పనులకు గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మకాలనీకి చెందిన 60 మంది లబ్ధిదారులకు ఇంటి నంబర్లు కేటాయించి వారికి యాజమాన్య హక్కుకు సంబంధించిన సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తమ్మ, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సౌకర్యాలను మెరుగుపర్చాలి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 8: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం సౌకర్యాలను మెరుగుపర్చాలని జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యుడు గన్నారపు శంకర్ డిమాండ్ చేశారు. మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలను గురువారం ఆయన పరిశీలించారు. ఇటీవల గురుకులంలో ఓ విద్యార్థి మృతి చెందడం, మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఆరా తీశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

జగిత్యాల రూరల్, ఆగస్టు 8: మండలంలోని హబ్సీపూర్ గ్రామంలో గురువారం సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కార్తీక్ రెడ్డి, కార్యదర్శి స్వప్న, కళాకారులు మహిపాల్, మల్లిక్ తేజ, రాజేందర్, ప్రవీణ్, అశోక్, పోచయ్య, ప్రకాశ్, రాజ్‌కుమార్, సురేశ్, రమేశ్, రాజేశ్వరి, రమ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 8: ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. జగ్గసాగర్ గ్రామంలో గురువారం బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైడిపెల్లి సత్యనారాయణరావు, కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, మారు జనార్దన్, వడ్డేపల్లి శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, బోగ గంగాధర్, రుద్ర శ్రీనివాస్, బొడ్ల రమేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

జగిత్యాల రూరల్, ఆగస్టు 8: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అంతర్గాంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన సాన్విక డెంగ్యూతో బాధపడుతుండగా చికిత్స చేసి, రక్తనమునాలను సేకరించారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అంబారిపేట గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్యామ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, ఆగస్టు 8: పెంబట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కథలాపూర్, ఆగస్టు 8: కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, పోతారం, పెగ్గెర్ల గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఏవో యోగితా గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ఎరువుల నిల్వల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుకాణాల్లో బోర్డులపై ఎరువుల నిల్వల సమాచారం ఉంచాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

చెప్యాలను సందర్శించిన అదనపు కలెక్టర్

కొడిమ్యాల, ఆగస్టు 8: మండలంలోని చెప్యాల గ్రామాన్ని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి సందర్శించారు. డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇనుగొండ స్వరూప, ఏపీవో సతీశ్, టీఏ భువన్, పంచాయతీ కార్యదర్శి స్వామి, ఐకేపీ సీఏ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

కొడిమ్యాల, ఆగస్టు 8: మండల కేంద్రంలో సాగు చేసిన పంటలను కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మంజులత, జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ మదన్‌మోహన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, గ్రీష్మా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే మానవ మనుగడ

కోరుట్ల, ఆగస్టు 8: చెట్ల పరిరక్షణతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని కోరుట్ల పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ దాసరి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా అటవీ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా కళాశాల ఆవరణలో గురువారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఆవరణలో పండ్లు, పూల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంబిక, పరశురాములు, సురేశ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విప్ కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్, ఆగస్టు 8: ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

పాఠశాల సందర్శన

రాయికల్, ఆగస్టు 8: భూపతిపూర్‌లోని ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్ సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఒకటో తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, సత్యనారాయణ, హేమలత, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం

కోరుట్ల, ఆగస్టు 8: పట్టణానికి చెందిన వెంకటమ్మకు శస్త్ర చికిత్స కోసం 'బీ' పాజిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు గురువారం మన్నెగూడెం గ్రామానికి చెందిన పురాణం రమేశ్, పైడిమడుగుకు చెందిన ఫారూక్‌తో రక్తదానం చేయించారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారు సెల్ నంబర్ 9966005153లో సంప్రదించాలని నాగరాజు కోరారు.

వైద్యుడికి సత్కారం

కొడిమ్యాల ఆగస్టు 8: కొడిమ్యాల గ్రామానికి చెందిన పర్లపల్లి జితేందర్ వరంగల్ ఎంజీఎం నుంచి కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతిపై వచ్చిన సందర్భంగా కడమేడ కళా సాహితీ సంస్థ ఆధ్వర్యంలో గురువారం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాజయ్య, సురేశ్, ఆదిరెడ్డి, సత్యానందం, అంజయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కథలాపూర్, ఆగస్టు 8: తమ సమస్యలను పరిష్కరించాలని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు గురువారం తాండ్ర్యాల గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మురళి, మౌనిక, మాధురి తదితరులు పాల్గొన్నారు.